ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం17 ఆగస్టు 2025

## అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో

# రేజింగ్ల రాజ్ కలశ యాత్ర..





**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి,ఆగస్టు,16**
1962 భారత- చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధుల వీరత్వాన్ని స్మరించుకుంటూ అఖిల భారత యాదవులు నిర్వహించే యాత్రనే రేజింగ్ల రాజ్ కలశ యాత్ర అంటారని అఖిల భారత యాదవ మహాసభల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ అన్నారు.ఈ మేరకు ఈ యాత్రను శనివారం నాడు నాగోల్ శుభం కన్వెన్షన్ నుంచి మన్సూరాబాద్ డివిజన్ మీదుగా అల్కాపురి లోని శ్రీకృష్ణ మందిర్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు భారీగా పాల్గొని బైకులు,కార్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చింతల రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఈ కలశ యాత్ర నవంబర్ 18వ తేదీన ఢిల్లీ జంతర్మంతర్ వద్ద ముగుస్తుందని అన్నారు.దేశ నలుమూలల నుంచి అన్ని రాష్ట్రాల యాదవ సంఘాలు చేసే యాత్ర ముఖ్య ఉద్దేశం యాదవుల యొక్క ఆహిర్ (యాదవ) రెజిమెంట్ పునఃస్థాపన కోసం యాత్రలు చేస్తున్నామని వారు



పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన యాదవవీరుల త్యాగాలను స్మరిస్తూ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర కృషిగా ఈ యాత్ర సాగుతుందన్నారు. యాదవులు దేశభక్తి లో కూడా ముందున్నారని ప్రజలకు తెలపడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాజ్ పుత్ జాట్ డోగ్రా వంటి ఇతర సామాజిక వర్గాలకు ప్రత్యేక రెజిమెంట్లు అమలు ఉండగా యాదవ సామాజిక వర్గానికి అలాంటి గుర్తింపు లేకపోవడం అవమానంగా భావించబడుతోందని కాబట్టి ప్రభుత్వం యాదవులకు ప్రత్యేక రెజిమెంట్లు కల్పించాలని అఖిలభారత యాదవ సంఘం డిమాండ్ చేస్తుందని వారు అన్నారు.అనంతరం బొంతు శ్రీదేవి మాట్లాడుతూ,అఖిల భారత యాదవ మహాసభ ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయం అని అన్నారు. యాదవుల ఐక్యతకు ఈ యాత్ర నిదర్శనం అని పేర్కొన్నారు. ఇందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్క యాదవ కుల సోదరీ, సోదరీమణులకు అభినందనలు తెలిపారు.ప్రత్యేక రెజిమెంట్లు యాదవ సామాజిక వర్గానికి ప్రభుత్వం కల్పించేదాకా తాము పోరాడుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్, నాగోల్ యాదవ సంఘం అధ్యక్షులు చింతల కిరణ్ కుమార్ యాదవ్,వివిధ సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ముందుకొచ్చిన

# మనసున్న మనిషి రాయికల్ శ్రీనివాస్..

### విద్యార్థులు, గ్రామ ప్రజలకు శుభవార్త.. మళ్లీ అందుబాటులో వాటర్ ప్లాంట్..

### 70,000 స్వంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించిన రాయికల్ శ్రీనివాస్....

### ప్రజల పిలుపు విన్న ఒక్క మనసు మళ్లీ ప్రవహించిన స్వచ్ఛజల ధార..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఫారుక్ నగర్ మండలం రాయికల్ గ్రామ ప్రజలు మరియు ఉన్నత పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం ఐ సాదక్ సంస్థ ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్,గత మూడునెలలుగా పనిచేయకపోవడంతో ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పలుమార్లు గ్రామ యువకులు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమస్యను తెలియజేసినా,ఎవరి నుండి ఎటువంటి స్పందన లభించలేదు.ఈ నేపథ్యంలో గ్రామ యువకులు ప్రాథమిక %ఉ% ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ విషయాన్ని రాయికల్ శ్రీనివాస్ కు తెలియజేస్తూ, స్కూల్‌కు ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు రాయికల్ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులు గ్రామస్థులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించారు.గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో,వెంటనే తన స్వంత ఖర్చుతో సుమారు ?70,000/- వ్యయంతో వాటర్ ప్లాంట్‌ను పూర్తిగా రిపేర్ చేయించి, మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చారు.మొన్న జరిగిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన షాద్‌నగర్ ఏసీపీ శ్రీ లక్ష్మీనారాయణ,సీఐ విజయ్‌కుమార్ పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, విద్యార్థులు రాయికల్ శ్రీనివాస్ గారి సేవా మనసుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్,మాజీ సర్పంచ్ దిద్దెల కృష్ణయ్య,మాజీ సర్పంచ్ పాండు నాయక్,మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ వాళ్ళ బృందం,ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్, వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య,నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్,బాసుపల్లి యాదయ్య,బ్యాగరి యాదగిరి,బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్,గడ్డపు కృష్ణయ్య,డీజే వేణు,బాలు, ప్రశాంత్,సందీప్,అభి,కారోబర్ యాదయ్య,పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..

**ప్రజావినికిడి,(హయత్ నగర్):**
హయత్ నగర్ డివిజన్ భారతీయ జనత పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసినా కార్యక్రమం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ గా ఆయన జీవితం ప్రారంభించి, రాజకీయాలలో అత్యున్నత పదవి చేపట్టి,పాకిస్తాన్



లాంటి శత్రు దేశాలనూ గడగడాలాడించి,ఒక ఓటు ను అక్రమంగా కొనలేక తన ప్రభుత్వాన్ని తృణ ప్రాయంగా వదులుకున్న మహా నేత...

మూడు సార్లు ప్రదాని పదవి చేపట్టి సొంతంగా ఇల్లు కూడా నిర్మించుకోని నిస్వార్థ నాయకురని,వారు చూపిన బాటలో నడుస్తూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపితం చేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు జాంజా నాయక్,పారంద మహేష్,డివిజన్ కార్యవర్గ సభ్యులు గోవింద చారి, జనార్దన్,నర్సింహా, సురేష్ రెడ్డి,సూర్య నాయక్,బాలు,అరుణ్ బీజేవైఎం నాయకులు ప్రేమ్,అఖిల్, భరత్,ప్రణవ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల అంగన్వాడీ కేంద్రం లో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేషపూజలు చేశారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటం, వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రీలత గ్రామస్థులు తదితరులు పాలొన్నారు.

## శ్రీ కాకతీయ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### శ్రీ కృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినాన శ్రీ కృష్ణాష్టమి,కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని శ్రీ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిపారు స్కూల్ విద్యార్థులు శ్రీకృష్ణ గోపికల వేషధారణలతో అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడు అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 79వ స్వతంత్ర దినోత్స వాన్ని బస్తీలలో జెండా ఎగరవేసిన పింగిలి సంపత్ రెడ్డి

**ప్రజావినికిడి,(మల్కాజిగిరి):**
15 ఆగస్టు 2025 నాడు అఖిలభారత అసంఘటిత అదేవిధంగా ఉద్యోగుల కాంగ్రెస్ కేకేసి తెలంగాణ చైర్మన్ కౌశల్ సమీర్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవాన్ని పలుచోట్ల అనగా మల్కాజిగిరిలోని సపిలిగూడ చౌరస్తాలో మారేడ్పల్లిలోని గాంధీ



నగర్ లో జరుపుకున్నారు. ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు బస్తివాసులకు తెలియజేసినారు తెలంగాణలో 92 శాతం అసంఘటిత కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తానని మరియు ప్రభుత్వం ద్వారా రావలసిన సంక్షేమ పథకాలు అసంఘటిత కార్మికులకు అందే విధంగా కృషి చేస్తానని బస్తివాసులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిఓసిడబ్ల్యు విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోట అనిత ఎల్లమ్మ ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ ఆటో యూనియన్ అధ్యక్షుడు బి కనకయ్య సెక్రటరీ ఎం. బాబు బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట్ డివిజన్ బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా సంగ్రం డొంగ్లికర్ ఎన్నిక

**ప్రజావినికిడి,(కొత్తపేట్):ఆగస్టు,16**
కొత్తపేట్ డివిజన్ బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా సంగ్రం డొంగ్లికర్ శనివారం నాడు నూతనంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ సంగరం మాట్లాడుతూ,తనకు ఈ పదవి రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ పదవి తనకు అప్పగించిన




డివిజన్ ప్రెసిడెంట్ మంచి రాజేష్ కుమార్ కి ధన్యవాదాలు తెలుపుతూ అట్లాగే కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గత 40 ఏళ్ల నుండి పార్టీలో ఉన్నానని,తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్త అని పేర్కొన్నారు. కొన ఊపిరి ఉన్నంతవరకు బిజెపి పార్టీలోనే ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

